(2)

శూద్రకమహాకవి విరచిత

# పద్మప్రాభృతకమ్

(భాణము)

తెలుగు వ్యాఖ్యానం: రవి ఇ.ఎన్.వి



**సీరియల్:** శూద్రకమహాకవి విరచిత “పద్మప్రాభృతకమ్” (భాణము) తెలుగు వ్యాఖ్యానం

**రచన:** రవి ఇ.ఎన్.వి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: అక్టోబరు 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=3845

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# పద్మప్రాభృతకమ్

దీని ముందుభాగం

[నాంద్యన్తే ప్రవిశతి సూత్రధారః]

సూత్రధార –

జయతి భగవాన్ స రుద్రః

కోపాదథవాఽప్యనుగ్రహాత్ యేన |

స్త్రీణాం విలాసమూర్తిః

కాన్తతరవపుః కృతః కామః ||

అపి చ –

[నాంది అంతమందు సూత్రధారుడు ప్రవేశించుచున్నాడు]

సూత్రధారుడు –

యేన = ఎవని, కోపాత్ అథవాఽపి అనుగ్రహాత్ = కోపము వలన లేదా అనుగ్రహము వలన, స్త్రీణాం = స్త్రీలయెడ, విలాసమూర్తిః = విలాసమూర్తియు, కాన్తతరవపుః = శోభించు శరీరము కలవాడునుగా, కృతః = చేయబడినవాడైన, కామః = మన్మథుడు (కలడో), సః భగవాన్ రుద్రః = అట్టి భగవంతుడైన ఈశ్వరుడు, జయతి = ఉత్కృష్టముగనున్నాడు.

**తాత్పర్యము:** ఎవని కోపము మరియు అనుగ్రహము వలన స్త్రీల యెడ విలాసమూర్తి, కాన్తివంతమైన శరీరము కలవాడుగా చేయబడిన మదనుడు కలడో, అట్టి రుద్రునికి జయము.

***విశేషములు:*** *కాన్తతరవపుః = అగ్నిచేత కాల్చబడిన పుత్తడి ఎలా మిక్కుటముగా శోభించునో, అలా ఈశ్వరకోపాగ్ని చేత కాల్చబడిన మన్మథుడు మెరుగుపెట్టబడిన కాంతి కలవాడాయెననుట. ఆర్యా వృత్తము*

ఇంకనూ –

పుష్పసముజ్జ్వలాః కురవకా నదతి పరభృతః

కాన్తమశోకపుష్పసహితం చలతి కిసలయమ్ |

చూతసుగన్ధయశ్చ పవనా భ్రమరరుతవహాః

సమ్ప్రతి కాననేషు సధనువిచరతి మదనః ||

కిఞ్చాన్యత్ –

పుష్పసముజ్జ్వలాః = మిక్కుటముగా పూచిన పూలుకలవైన, కురవకా = కురవకమను వృక్షము తో, పరభృతః = కోకిల, నదతి = మోదమందుచున్నది. కిసలయం = చివురుటాకు, కాన్తం = సుందరమైన, అశోకపుష్పసహితం = అశోకకుసుమసహితముగ, చలతి = కదలుచున్నది. పవనాః = గాలులు, భ్రమరరుతవహాః = తుమ్మెదలగానములను మోయుచూ, చూతసుగన్ధయః చ = లేత మామిడి పిందెల సువాసనలను కలిగినవి. సంప్రతి = ఇప్పుడు, కాననేషు = ఉద్యానములలో, మదనః = మదనుడు, సధను = ధనువుతో కూడి, విచరతి = విహారము చేయుచున్నాడు.

**తాత్పర్యము:** కురవక కుసుమశోభచేత కోకిల ఆనందించుచున్నది. అశోకపుష్పమును కూడి చివురుటాకు కదలుచున్నది. మందమారుతములు తుమ్మెదగానములను, మావి సుగంధములను వీయుచున్నవి. ఇప్పుడు మదనుడు ధనువిహారము చేయుకాలము.

***విశేషములు:*** *నాంది తర్వాత ప్రస్తావనలో ఋతువర్ణన చేయడం ఐచ్ఛికమైన ఒక అంశం. ఇక్కడ వసంతకాలవర్ణన. స్వభావోక్తి అలంకారం.*

ఇంకేమిటి –

ఆతోద్యం పక్షిసంఘాస్తరురసముదితాః కోకిలా గాన్తి గీతం

వాతాచార్యోఽపదేశాదభినయతి లతా కాననాన్తః పురస్త్రీ |

తాం వృక్షాః సాధయన్తి స్వకుసుమహృషితాః పల్లవాగ్రాంగుళీభిః

శ్రీమాన్ ప్రాప్తో వసన్తస్త్వరితమపగతో హారగౌరస్తుషారః ||

పక్షిసంఘాః = పక్షిసమూహములు, ఆతోద్యం = నేపథ్యవాద్యమున, తరురసముదితాః = చెట్లస్రావములను త్రావినవి (అయి), కోకిలాః = కోకిలలు, గీతం = గానములను, గాన్తి = గానము చేయుచున్నవి. కాననాన్తఃపురస్త్రీ = ఉద్యానవనమనెడు అంతఃపురమందు నివసించు యువతి, లతా = తీవె, వాతాచార్యోపదేశాత్ = గాలి అనెడు ఆచార్యుని ఉపదేశము వలన, అభినయతి = అభినయించుచున్నది. తాం = ఆ తీవెను, స్వకుసుమహృషితాః = తన యందు కుసుమించిన

పూలచేత సంతుష్టినందినదానిని, వృక్షాః = వృక్షములు, పల్లవాగ్రాంగులీభిః = చివురుటాకుల చేతి వ్రేళ్ళతో, సాధయన్తి = పరామర్శించుచున్నవి. హారగౌరః తుషారః = గౌరవర్ణహారమయమైన మంచు, త్వరితం = త్వరగా, అపగతః = వెడలినది. శ్రీమాన్ వసన్తః = శ్రీమంతుడైన వసంతుడు ప్రాప్తః = దయచేసెను.

**తాత్పర్యము:** పక్షుల నేపథ్యవాయిద్యమున రసపానమత్తములైన కోయిలలు గానమొనర్చుచున్నవి. ఉద్యానవనాంతఃపురస్త్రీ యనెడు తీవె అనిలాచార్యోపదేశమును అభినయించుచున్నది. తనయందు కుసుమించిన పూలతో కూడిన యా లతలను వృక్షములు తమ చేతి వ్రేళ్ళతో సాధించుచున్నవి. హారములను వలె తెల్లటి మంచు త్వరితముగా వెడలిపోయినది. శ్రీమంతుడు వసంతుడేతెంచెను.

***విశేషములు:*** *సమాసోక్తి. నాట్యశాస్త్ర పరామర్శ నెపమున ప్రకృతార్థమైన వసంతము వర్ణింపబడినది. ఈ పద్యములో ఇతివృత్తము సూచితము. పక్షుల దరువులు, ఈ భాణమున కాన్పట్టు పాత్రలు చెప్పెడు మాటలు. వాటిని నేపథ్యీకరించి చేయు గానము శశు దను విటుని మాట. హారగౌరమైన తుషారము వెడలుట ప్రథమ నాయిక అవగమనమును, వసంతప్రాప్తి నూత్ననాయిక సంప్రాప్తిని సూచించుచున్నది. (స్రగ్ధరా – మ ర భ న య య య)*

*ఆతోద్యము: భరతుని నాట్యశాస్త్రమున నాట్యమునకేకాదశాంగములు సూచింపబడినవి. అందుననాతోద్యము ఒకటి. ఈ ఏకాదశాంగముల స్వరూపమే నాట్యశాస్త్రసంగ్రహము.*

*రసభావాహ్యభినయాః ధర్మీవృత్తిప్రవృత్తయః* /

*సిద్ధిః స్వరాః తథాతోద్యం గానం రంగశ్చ సంగ్రహః* //

*ఆతోద్యములు నాలుగు తెఱగులు. తతము (తంత్రీగతము. ఉదా:వీణ), అవనద్ధము (చర్మముచే మూయబడినది. మద్దెల), ఘనము (కంచుతాళములు), సుషిరము(వేణువు).*

మూలదపి మధ్యాదపి విటపాదప్యఙ్కురాదశోకస్య |

పిశునస్థమివ రహస్యం సమన్తతో నిష్కసతి పుష్పమ్ ||

అహో అయమ్ –

ససంభ్రమపరభృతరుతః ససిన్ధువారః సకున్దసహకారః |

సమదమదనః సపవనః సయౌవనజనప్రియః కాలః ||

(నిష్క్రాన్తాః)

(స్థాపనా)

మూలాదపి = మూలమునందు, మధ్యాదపి = మధ్యయందు, విటపాదపి = కొమ్మలపై, అశోకస్య = అశోకకుసుమంపు, అంకురాత్ = మొగ్గలలో, పిశునస్థం = ఖలునియందు ఉంచిన, రహస్యమివ = రహస్యము వలె, సమన్తతః = బాగుగా విచ్చికొని, పుష్పమ్ = కుసుమము, నిష్కసతి = బయల్వెడలుచున్నది.

**తాత్పర్యము:** మూలలో, మధ్యలోనూ, కొమ్మలపైననూ, అశోకపుష్ప మొగ్గలలోనూ, ఖలుని యందు దాచిన రహస్యము వలె కుసుమము విచ్చి బయల్వెడలుచున్నది.

***విశేషములు:*** *ఆర్యా. పిశునస్థ రహస్యమివ సమన్తతో నిష్కసతి పుష్పమ్ – ఉపమాలంకారము.*

అహో, ఇది –

కాలః = కాలము, ససంభ్రమపరభృతరుతః = కోకిలగానము సంభ్రమముతో కూడియున్నది, ససిన్ధువారః స కుందసహకారః = సిన్ధువార, కుంద, లే మామిడి వృక్షములతో శోభించుచున్నది, సమదమదనః = మదించిన మదనుని కలిగినది, సపవనః = చక్కని గాలులతో కూడినది, సయౌవనజనప్రియః = యౌవనజనులతో ప్రియమైనది.

**తాత్పర్యము:** కాలము కోకిలగానములచేత సంభ్రమము. సిన్ధువార, కుందములచేత, లేమావిళ్ళచేత, మదనునిచేత, గాలులచేతనూ కూడినది. నవయువకులకు ప్రియభాజనమైనది. ఆర్యావృత్తము.

– (నిష్క్రమింతురు).

– (స్థాపనా).

*(ఈ స్థాపనా అన్న శబ్దము కేవలం భాసనాటకములందే గానవచ్చును. ఇతర సంస్కృతనాటకాలలో ప్రవేశకము అని దీని పేరు. ఈ శబ్దప్రయోగం ఈ భాణక ప్రాచీనతను సూచించుచున్నది.)*

(తరువాయి భాగం వచ్చేవారం)

For Latest Telugu Books - Visit now:
Kinige.com